రోజు వారీగా సదరం స్లాట్ బుకింగ్

ములుగురూరల్, జూలై 29 : దివ్యాంగుల కోసం మీ సేవ కేంద్రాల్లో ప్రతి రోజూ కొత్తగా సదరం స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కలెక్టర్ టీఎస్ దివాకర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యూవల్ కోసం మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత స్లాట్ బుక్ అవుతాయన్నారు. నూతన సదరం స్లాట్ బుకింగ్ కోసం వచ్చే వారి పేరుతో పాటు మొబైల్ నంబర్, ఫొటోను ఆపరేషటర్లు, వీఎల్ ఈలు జాగ్రత్తగా అప్‌లోడ్ చేయాలన్నారు. సదరు దివ్యాంగుల మొబైల్ నంబర్‌కు వచ్చిన మెస్సెజ్ ఆధారంగా క్యాంపునకు హాజరు కావాలని సూచించారు.

నేడు రెండో విడుత రుణమాఫీ..

ప్రభుత్వం నేడు రెండో విడుత రైతు రుణమాఫీ విడుదల చేయనున్నట్లు కలెక్టర్ దివాకర పేర్కొన్నారు. రూ. లక్ష నుంచి లక్షన్నర లోపు నిధులను మధ్యాహ్నం 12 గంటలకు సీఎం హైదరాబాద్ నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా, దీనిలో భాగంగా అదే సమయానికి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశామని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎంపిక చేసిన రైతులు పాల్గొనాలని సూచించారు.

'నవోదయ'లో ప్రవేశాలకు నోటిఫికేషన్ : డీఈవో

భూపాలపల్లి రూరల్, జూలై 29: జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్, గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, 6వ తరగతిలో ప్రవేశం లభిస్తే 12వ తరగతి వరకు ఆంగ్లంలో సెంట్రల్ సిలబస్ బోధనతో విద్యార్థులు చదువుకోవచ్చని తెలిపారు. జనవరి 18న ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గంజాయి విక్రయదారులపై కేసు నమోదు : డీఎస్పీ

మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్ రావు

భూపాలపల్లి రూరల్, జూలై 29: పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ సంపత్‌రావు వివరాలు వెల్లడించారు. బస్టాండ్ వద్ద గల కూరగాయల మార్కెట్‌లో గంజాయి అమ్ముతున్నారని విశ్వసనీయమైన ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా కాసింపల్లికి చెందిన దేవర కిశోర, మోకిడి అజయ్, హుజూరాబాద్ మండలం రంగాపూర్‌కు చెందిన రెడ్డబోయిన అరవింద్ గంజాయితో దొరికారు. దాన్ని తూకం వేయగా 3.335 కిలోలు ఉన్నదని, ఈ గంజాయి మార్కెట్ విలువ దాదాపు రూ.83,375 ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేశ్ కుమార్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ ఉద్యోగికి జాతీయస్థాయి అవార్డు

అవార్డు తీసుకుంటున్న మహేశ్

కాళేశ్వరం, జూలై 29: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో డోలు వాయిద్యుడిగా పని చేస్తున్న చిలుముల మహేశ్‌ను జాతీయస్థాయి అవార్డు వరించింది. కళా రంగంలో చేసిన విశిష్ట సేవలకు విశ్వవిఖ్యాత ఆర్ట్స్ కల్చర్ అకాడమీ శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జూలై 28న హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో గౌతమి బంగారు నంది అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహేశ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సమితి చైర్మన్ ఆకుల విద్యాసాగర్, ఎస్వీఆర్ వెంకటేశ్, అవధానుల ప్రసాద్ పాల్గొన్నారు.

సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఏఎస్పీ

ఏటూరునాగారం, జూలై 29 : సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ కోరారు. ఏటూరునాగారంలో పోగొట్టుకున్న, చోరికీ గురైన 11 సెల్‌ఫోన్లను రికవరీ చేసి, సంబంధిత వ్యక్తులకు సోమవారం ఏఎస్పీ ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ల రికవరీ కోసం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలకు పోలీసుల ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు గతేడాది నుంచి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొబైల్ పొగొట్టుకున్న వినియోగదారులు సీఈఐఆర్ పోర్టల్‌లో బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇస్తే వెంటనే ఫోన్‌ను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎవరికైనా ఫోన్ దొరికితే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని కోరారు. పస్రా గ్రామానికి చెందిన జెట్టి రాజు, కల్తీ సుగుణ, మహబూబాబాద్‌కు చెందిన పీ శరత్, తొర్రూరుకు చెందిన కిషన్, చెల్పాకకు చెందిన పోశమల్లు, ఏటూరునాగారానికి చెందిన వసంత్ కుమార్, రంజిత్ కుమార్, సుఖేశ్, శ్రీరాములు, రాంనగర్‌కు చెందిన రాజ్‌కుమార్‌కు సంబంధించిన ఫోన్లను రికవరీ చేసి అప్పగించారు. రికవరీలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్, హరీశ్‌ను ఏఎస్పీ అభినందించారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

ములుగురూరల్, జూలై29: బస్సు ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. హనుమకొండ నుంచి ప్రయాణికులతో వస్తున్న అంకన్నగూడెం బస్సు ఒకేసారి బ్రేక్ వేయడంతో వెనక బైక్‌పై వస్తున్న సురేందర్ అదుపు తప్పి ఢీకొట్టాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు కాగా కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, RUMANA FATHIMA (New Name), previously called RUMAN FATIMA (Old Name), and residing at H.No. 25-8-441/1, Bapuji Nagar, Kazipet, Hanumakonda Dist.- 506003, T.S., India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

కొండచిలువను చుపుతూన్నఅధికారులు

చెరుకూరులో కొండ చిలువ

పట్టుకొని అడవిలో వదిలిన అధికారులు

వాజేడు, జూలై 29 : మండలంలోని చెరుకురులోని ప్రధాన రహదారి పక్కన హోటళ్లు నిర్వహిస్తున్న వారి ఇండ్ల మధ్యలోకి సోమవారం కొండ చిలువ రావడంతో గ్రామస్తులు భయాందోళన చెంది, అటవీ శాఖ అధికారులకు, వారు ఎఫ్ఆర్వో చంద్రమౌళికి సమాచారం అందించారు. ఎఫ్ఆర్వో చొరవతో వెంకటాపురం నుంచి వచ్చిన స్నేక్ క్యాచర్ భార్గవ్ పామును పట్టుకొని అటవీశాఖ అధికారులతో కలిసి లొట్టపిట్టగండి సమీపంలోని అడవిలో వదిలిపెట్టారు. ఎఫ్‌బీవోలు చరణ్, వాసుబాబు తదితరులు ఉన్నారు.

దేవుడి ఫొటో వద్ద కుబుసం విడిసిన పాము

ములుగురూరల్, జూలై 29 : ఇంట్లో ఉన్న దేవుళ్ల ఫొటోల వద్ద నాగుపాము కుబుసం విడిచిన సంఘటన జిల్లా కేంద్రంలోని సఫాయివాడలో సోమవారం జరిగింది. వివరాలు.. కాలనీకి చెందిన పారునందుల స్వామి-మల్లిక ఇంట్లో ఉన్న ఎల్లమ్మ పీట కింద నాగుపాము కుబుసం విడించి వెళ్లినట్లు తెలిపారు. కాగా, గ్రామస్తులు అది చూసి బోనాల పండుగ నాడు ఇంట్లో పాము కనిపించడం శుభసూచికమని, మరి కొందరు కురుస్తున్న వర్షాల కారణంగా పాము ఇంట్లోకి వచ్చి వెళ్లినట్లు తెలిపారు.

జగన్నాథపురం ఇండ్ల ముందు మురుగునీటి నిల్వలు

నాగారం శివాలయ వీధిలో అపరిశుభ్రంగా పరిసరాలు

ఇండ్ల మధ్యలో మురుగు నీటి నిల్వలు

- ఇబ్బందులు పడుతున్న నాగారం, జగన్నాథపురంవాసులు
- దోమల వ్యాప్తి.. జ్వరాలతో బాధపడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు.. ప్రజల అవస్థలు

ఇండ్ల ముందు మురుగునీటి నిల్వలు

వాజేడు, జూలై29: మండలంలోని జగన్నాథపురం గ్రామంలోని 163 జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు లేకపోవడంతో, నాగారం గ్రామంలోని శివాలయం వీధిలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇండ్ల మధ్యలో మురుగునీరు నిలిచిపోయింది. దీంతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాల బారిన పడడడంతోపాటు దుర్వాసనతో ఆయా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాలు అధ్వానంగా ఉన్నాయని పలు మార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల జగన్నాథపురానికి చెందిన బొగ్గుల కంచన(50) జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. పలువురు మలేరియా, వైరల్, డెంగీ లాంటి జ్వరాలు సోకి ప్రైవేట్ వైద్యం పొందుతూ వేల రూపాయలు చెల్లిస్తున్నారు. గోదావరి వరదలు వచ్చి తగ్గుతున్న క్రమంలో వరద ముంపు ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇండ్ల మధ్యలో ఉన్న మురుగునీరు బయటకు పోయేలా చూడడంతోపాటు పారిశుధ్య పనులను చేపట్టి జ్వరాల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నం

మురుగు నీటితో దోమలు వ్యాప్తి చెంది జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నం. పలు మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. మురుగునీరు బయటకు పోయేలా చూడాలి.

- కొప్పనాతి కృష్ణమూర్తి, నాగారం

జ్వరాలు వస్తున్నయ్

వర్షాలతో ఇండ్ల ముందు మురుగు నీటి నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. పాములు, తేళ్లు సంచరిస్తుండడంతో భయం గుప్పిట్లో ఉంటున్నం. దోమలు పెరిగి జ్వరాలతో అవస్థలు పడుతున్నం.

- చిరుమర్తి రామక్క, నాగారం

ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

శాంతినగర్‌లో రోడ్డుపై ధర్నా


పాఠశాల ఏర్పాటు చేయాలని ధర్నా చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల, జూలై 29: మండలంలోని కైలాపూర్ గ్రామశివారు శాంతినగర్‌లో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేశ్, విముక్తి చిరుతల పార్టీ(వీసీకే) ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాలా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలోని చిన్నారులు, తల్లిదండ్రులతో కలిసి రోడ్డుపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిట్యాల, టేకుమట్లకు ప్రాథమిక పాఠశాలకు పిల్లలు బస్సుకు వెళ్తున్నారన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే స్థానికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఏ విద్యార్థి నాయకుడు చేరిపెల్లి విజయ్, వీసీకే గ్రామ అధ్యక్షులు పర్లపెల్లి శ్రీకాంత్, రాంబాబు, నవీన్, కిషన్, లచుమయ్య, శ్రీను, ఇస్తారి, లక్ష్మి, జేయమ్మ, సరోజన, విజయ, కాంతమ్మ, అనూష పాల్గొన్నారు

మోటర్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలి

రైతులకు విద్యుత్ ఎస్ఈ మల్ఛార్ నాయక్ సూచన

రైతులతో మాట్లాతున్న ఎస్ఈ మల్ఛార్ నాయక్

గణపురం, జూలై 29: రైతులు మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి, ములుగు విద్యుత్ ఎస్ఈ మల్ఛార్ నాయక్ సూచించారు. ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట కార్యక్రమంలో భాగంగా గణపురం(ములుగు) మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కొత్త ఏబీ స్విచ్‌లు, డ్యామేజ్ అయిన పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేసే పనులను పరిశీలించారు. భూపాలపల్లి ఏడీఈ శ్రీనివాస్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 9న సెలవుదినంగా ప్రకటించాలి

ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్

వెంకటాపురం(నూగూరు)/కృష్ణకాలనీ, జూలై 29: అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాటారంలో జరిగే ఆదివాసీ గిరిజనుల బహిరంగసభ కర పత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తైనేని శంకర్, తైనేని రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి గణేశ్, తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యులు తైనేని శ్రీరామ్, సంఘం సభ్యులు బొడ్డు సదానందం, లక్ష్మయ్య కాల్వపల్లి మల్లయ్య, తైనేని నగేశ్, గుండ్ల నారాయణ, చిలుకల రాజయ్య, గంజి గట్టయ్య, తేనెని సుధాకర్, కోలకని నర్సింహులు పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణలో ఆదివాసీ, ఉపాధ్యాయ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీగూడాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. నాయకులు సాయి, మునేశ్వరావు, సోమరాజు, రామచందర్, సతీశ్ పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు..

కాటారం: వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ నాగార్జున

వాజేడు/వెంకటాపూర్/ఏటూరునాగారం /మహా ముత్తారం /కాటారం/టేకుమట్ల, జూలై 29: మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో కాటారం, టేకుమట్ల-వెలిశాల-గర్మిళ్లపల్లి ప్రధాన రహదారి వెంట పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సైలు అభినవ్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది రమేశ్, మల్లయ్య, చంద్రశేఖర్, మహేందర్ పాల్గొన్నారు. మహా ముత్తారం మండలంలో స్థానిక ఎస్సై మహేందర్ కుమార్ వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఏటూరునాగారం మండలంలో మావోయిస్టుల బంద్ నేపథ్యంలో పోలీసులు సోమవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీసులు అప్రమత్తమై రొయ్యూరు, ఏటూరునాగారం ప్రధాన రహదారుల వద్ద వాహనాల తనిఖీని ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో చేపట్టారు. వెంకటాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామ పరిధిలో బండ్లపాడు గొత్తికోయల గూడెంలో ఎస్సై జక్కుల సతీశ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. వాజేడు మండలంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేశారు. వాహనాలకు అనుమతి పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మహా ముత్తారం, జూలై 29: మండలంలోని బోర్లగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపర్తి బతుకయ్య 15 ఏళ్ల కింద కాటారం నుంచి జీవనోపాధి కోసం బోర్ల గూడెం వచ్చి వడ్రంగి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. అందులో బైక్, వివిధ యంత్రాలు, పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ. 5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఇల్లు కూలి మహిళకు గాయాలు

భూపాలపల్లి రూరల్, జూలై 29: పట్టణంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు హనుమాన్‌నగర్ కాలనీలో నివసిస్తున్న దారంగుల సత్తమ్మ రేకుల ఇల్లు ఆదివారం రాత్రి కూలింది. ఇంట్లో నిద్రిస్తున్న సత్తమ్మపై రేకులు పడడంతో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే దవాఖానకు తరలించారు. సోమవారం స్థానిక కౌన్సిలర్ ముంజాల రవీందర్ గౌడ్ సత్తమ్మ కుటుంబ సభ్యులను కలిసి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు.

ఐటీడీఏ ఏపీవో వసంతరావు బదిలీ

ఏటూరునాగారం, జూలై 28 : ఏటూరునాగారం ఐటీడీఏ ఏపీవో (అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి) జే వసంతరావు బదిలీ అయ్యారు. రాష్ట్రంలోని ఐటీడీఏల్లో పనిచేస్తున్న ఏపీవోలను ప్రభుత్వం బదిలీ చేసింది. బదిలీల్లో వసంతరావును ఉట్నూరు ఐటీడీఏ ఏపీవోగా బదిలీ చేశారు. కాగా, అక్కడ ఏపీవోగా పనిచేస్తున్న భీంరావును ఏటూరునాగారం ఏపీవోగా నియమించారు. ఒకటి రెండు రోజుల్లో వసంతరావు రిలీవ్ కానున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

మంగపేట ,జూలై29: ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సోమవారం తెలంగాణ తల్లి విగ్రహానికి వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు శ్రీనివాసాచారి, కేశవరావు, అఫ్జల్, ఏడుకొండలు, సంతోష్, వాసుదేవ మూర్తి, హుస్సేన్, కౌసర్‌పాషా, శ్రీనివాస్, లింగయ్య, అహ్మద్, నరేందర్ పాల్గొన్నారు.

వాగులో కొట్టుకుపోయి గేదె మృతి

మహా ముత్తారం: వాగులో పాడి గేదె కొట్టుకుపోయి మృతి చెందింది. సోమవారం మండలంలొని కనుకునూర్ గ్రామానికి చెందిన భూపతి సదానందానికి చెందిన గేదె మేతకు వెళ్లి ఇంటికి వచ్చే క్రమంలో వాగు దాటుతూ కొట్టుకు పోయిం ది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

31న ఆటోడ్రైవర్ల సమస్యలపై చలో అసెంబ్లీ

ములుగురూరల్, జూలై29: ఈ నెల 31వ తేదీన ఆటోడ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన 'అసెంబ్లీకి వినతిపత్రం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. ములుగులో సోమవారం రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నరేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ. వెయ్యి కోట్ల బడ్జెట్‌ను ప్రకటించాలన్నారు. అనంతరం ఆటో బతుకులు సీరియల్ 6వ ఎపిసో డ్‌ను విడుదల చేశారు. సమావేశంలో డ్రైవర్లు హైమద్, హరీశ్, ఓంకార్‌చారి, కిరణ్, తిరుపతి, కుమార్, సాయి, సందీప్, నరేశ్, వినయ్, కర్ణాకర్ పాల్గొన్నారు.

31న దివ్యాంగ విద్యార్థుల శిబిరం

ములుగురూరల్, జూలై 29 : ఈ నెల 31న ములుగు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రం వద్ద దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని, విద్యాశాఖ కోఆర్డినేటర్ గుళ్లపల్లి సాంబయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టిఫిషియల్, లింబ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో ములుగుకు చెందిన 18 ఏండ్ల లోపు దివ్యాంగ విద్యార్థులు హాజరు కావాలన్నారు. ఆధార్‌కార్డు, ఆదాయం, తెల్లరేషన్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సదరం సర్టిఫికెట్ లేదా ప్రభుత్వ వైద్యుడి వద్ద తీసుకున్న సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలపై ఎంఈవో, హెచ్ఎంల ధ్రువీకరణను తీసుకోనిరావాలని సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 9705856344ను సంప్రదించాలని సూచించారు.

టేకులగూడెం వాగుపై తొలగిన వరద

రెండు రాష్ట్రాలకు కొనసాగిన రాకపోకలు

వాజేడు : టేకులగూడెం గ్రామశివారులో రహదారిపై ఉదయం తొలగిన వరదనీరు

వాజేడు, జూలై 29 : మండలంలోని టేకులగూడెం గ్రామశివారులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి వెళ్లే 163 జాతీయ రహదారి రేగుమాగు వాగుపై సోమవారం ఉదయం వరద తగ్గింది. దీంతో వాహన రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. మళ్లీ పేరూరు వద్ద సాయంత్రం 5 గంటలకు 15. 570 మి.మీ (49) అడుగుల మేర గోదావరి ప్రవహిస్తోందని సీడబ్ల్యూసీ అధికారులు వెల్లడించారు. వాజేడు, గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్య నీట మునిగిన రహదారిపై సైతం మోకాళ్ల లోతు వరద ప్రవహిస్తోందన్నారు. పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతోంది.

వర్షానికి కూలిన పెంకుటిల్లు

మంగపేట, జూలై29: మండల కేంద్రంలోని పొదుమూరులో సోమవారం దాగం సత్యంకు చెందిన పెంకుటిల్లు కూలింది. మూడు రోజుల క్రితం ఆయన కుటుంబ సమేతంగా కన్నాయిగూడెం మండలంలోని గూర్రేవులకు వెళ్లాడు. ఇటీవల కురిసిన వర్షాలతో పెంకుటిల్లు నేలమట్టమైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సుమారు రూ. 2లక్షల పైచిలుకు ఆస్తి నష్టం వాటిల్లిందని, తనకు ప్రభుత్వపరంగా సాయమందించాలని బాధితుడు కోరాడు.

కారును ఢీ కొన్న తుఫాన్ వాహనం..

ఏటూరునాగారం, జూలై 29: మండలంలోని చిన్నబోయినపల్లి సమీపంలో సోమవారం కారు, తుఫాన్ వాహనం ఢీ కొన్నాయి. ఏటూరునాగారం నుంచి హనుకొండ వైపు వెళ్తున్న కారును ఛత్తీస్‌గఢ్ నుంచి మేడారం వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు దెబ్బతిన్నది. ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రోగిని పరీక్షిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

మంగపేట, జూలై 29 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో అప్పయ్య సూచించారు. సోమవారం మండలంలోని శనగకుంట, నర్సింహసాగర్, కోమటిపల్లి పరిధిలోని రేగులగూడెం ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉప కేంద్రాల పరిధి వైద్య శిబిరాల వద్ద చేస్తున్న రక్త పరీక్షలు, మందుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు. వైద్యులు నిఖిల్, వైశాలి, యమున బృందంతో మాట్లాడుతూ గ్రామాల వారీగా జ్వరాలు సోకిన వారి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మల్లూరు, మంగపేటలోని ఆర్ఎంపీలకు సూచనలు చేశారు. మందుల దుకాణాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ లాబ్ తనిఖీ చేసి, ఫీజుల వివరాలతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని నోటీసు జారీ చేశారు.

బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట, జూలై 29: మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య కుటుంబాన్ని సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఆదివారం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇల్లుకాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితుడికి న్యాయం జరిగేలా కలెక్టర్‌తో మాట్